# న్యూస్ ఇండియా

తెలుగు జాతీయ దినపత్రిక

www.newsindiatelugu.com



**రిపోర్టర్లు కావలెను**

ఐదేళ్లుగా తెలుగు పత్రికారంగంలో సంచలన వార్తలతో దూసుకెళ్తున్న న్యూస్ ఇండియా తెలుగు దినపత్రికకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను. ఎలాంటి యాడ్స్ టార్గెట్ లేవు.

ఫోన్ నెం. 8125551235




హైదరాబాద్ | సంపుటి : 4 సంచిక : 99 | 9-5-2025 శుక్రవారం | పేజీలు : 10 వెల : రూ. 3

Published From Hyderabad, Circulated by Rangareddy, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## పాక్ దాడులను అప్పటికప్పుడే
# తిప్పికొట్టాం

- యుద్ధ విమానాలతో దాడికి పాక్ విఫలయత్నం
- జమ్మూ, రాజస్థాన్, పంజాబ్‌లపైకి ప్రయోగం
- విమానాశ్రయం, సైనిక కేంద్రాలే లక్ష్యం..
- ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించిన శత్రు దేశం
- 3 ఫైటర్ జెట్లసహా అన్నింటినీ చిత్తుచేసిన భారత సైన్యం
- మనకు ఎటువంటి నష్టమూ జరగలేదు: రక్షణశాఖ
- ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల్లో బ్లాక్‌అవుట్
- ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని ప్రజలకు హెచ్చరిక
- ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్ అర్ధంతరంగా రద్దు
- ప్రధాని మోదీకి పరిస్థితిని వివరించిన డోభాల్
- ఢిల్లీలో హై అలర్ట్.. దేశవ్యాప్తంగా అప్రమత్తత
- తొలుత 15 చోట్ల దాడులకు పాక్ పన్నాగం
- ముందుగానే గుర్తించి అడ్డుకున్న మన సైన్యం
- పాకిస్థాన్ రక్షణ వ్యవస్థల ధ్వంసం





ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగట్టింది. రెచ్చగొట్టే ధోరణిని మళ్లీ ప్రదర్శించింది. గురువారం రాత్రి క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను మన దేశంపైకి ప్రయోగించింది. సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌లపైకి వాటిని వదిలింది. జమ్మూ విమానాశ్రయంతోపాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. 35 నిమిషాలపాటు

వివరాలు 2లో..



## హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రానివ్వొద్దనే
# 'హైడ్రా' తెచ్చాం

- సికింద్రాబాద్ బుద్ధభవన్‌లో 'హైడ్రా' పోలీస్ స్టేషన్ ప్రారంభం
- ఇతర మెట్రో నగరాల సమస్యలు హైదరాబాద్‌కు రాకుండా చూడటమే లక్ష్యమన్న రేవంత్
- చెరువులు, నాలాల ఆక్రమణల నియంత్రణకు 'హైడ్రా' ఏర్పాటు
- ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణే 'హైడ్రా' ఉద్దేశం





హైదరాబాద్: దేశంలోని పలు మెట్రో పాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు నెలకొంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ కు అలాంటి పరిస్థితి రానియొద్దని భావించి హైడ్రాను తీసుకొచ్చినట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ బుద్ధభవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. "బెంగళూరులో గత ఏడాది వేసవిలో నీటి కరవు వచ్చింది. ముంబయి, చెన్నై వంటి నగరాల్లో వరదలు వస్తే.. 2, 3 అంతస్తుల భవనాలు సైతం మునిగిపోయిన పరిస్థితుల్ని మనం చూశాం.

వివరాలు 2లో..

పాక్ మిసైల్ దాడులకు ప్రయత్నించింది..

## మేం కూడా అదే రేంజులో బదులిచ్చాం

- మరోసారి మీడియా ముందుకు వచ్చిన వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీ
- జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి పాక్ కాల్పుల ఉద్ధృతి
- కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, రాజౌరి సెక్టార్లలో దాడులు
- పాక్ కాల్పుల్లో 3 మహిళలు, 5 చిన్నారులతో సహా 16 మంది అమాయకుల మృతి
- దాయాది చర్యలకు భారత్ బలమైన సమాధానం ఇచ్చిందన్న మహిళా సైనికాధికారులు
- పాక్ సంయమనం పాటిస్తే, ఉద్రిక్తతలు పెంచబోమని స్పష్టీకరణ



సరిహద్దు గ్రామాల ప్రజలపై కాల్పులు జరిపి 16 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్నందునే పాకిస్థాన్ పై దాడులు చేయాల్సి వచ్చిందని భారత వాయుసేన వింగ్ కమాండర్

వివరాలు 2లో..

## నైపుణ్య శిక్షణ.. ఉద్యోగావకాశాలు

- జేఎన్‌టీయూహెచ్‌తో టీసీఎస్ అయాన్ ఒప్పందం
- తొలిదశలో 100 మంది విద్యార్థులకు 20 వారాల శిక్షణ
- శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం



ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు జేఎన్‌టీయూ–హైదరాబాద్.. టీసీఎస్ అయాన్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. 'ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రామ్' కింద తొలిదశలో మంథని జేఎన్‌టీయూలో పైలట్ ప్రాజెక్టుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. 100 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని.. టీసీఎస్ అయాన్ 20 వారాల శిక్షణ ఇస్తుంది. అనంతరం ఈ సంస్థకు అనుబంధంగా

వివరాలు 2లో..

## మా జవాన్లు తలుచుకుంటే
# పాక్ ఉండదు




- భారత్ వైపు కన్నెత్తిచూస్తే నూకలు చెల్లినట్టే
- 'ఆపరేషన్ సిందూర్' వెనుక 140 కోట్ల మంది భారతీయులున్నారు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన సంఘీభావ ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

## మిర్చి క్వింటాకు
# రూ.10,374

అంతకంటే తక్కువ ధర పలికితే ఎంఐఎస్ కింద రైతులకు కేంద్రం సాయం: కిషన్‌రెడ్డి



మార్కెట్ జోక్యం పథకం (ఎంఐఎస్) కింద కేంద్ర వ్యవసాయశాఖ తెలంగాణలో మిర్చి ధర క్వింటాకు రూ.10,374గా నిర్ణయించిందని, బహిరంగ మార్కెట్‌లో ఇంతకంటే తక్కువ ధరకు రైతులు విక్రయించాల్సి వస్తే ఆ తేడా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం


వివరాలు 2లో..

## దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి

### పాకిస్థాన్ ఎంపీ కన్నీంటి పర్యంతం

- భారత్ దాడులతో పాక్ విలవిల... పార్లమెంట్‌లో ఎంపీ ఆవేదన
- ఆపరేషన్ సిందూర్, పాక్‌లో డ్రోన్ల కలకలంపై ఎంపీ ఆందోళన
- భారత్ నుంచి మమ్మల్ని కాపాడలంటూ పాకిస్థాన్ ఎంపీ కన్నీరు!
- మనల్ని నిందితుల్లా చూస్తున్నారని ఆవేదన

వివరాలు 2లో..



## అందాల పోటీకి ముస్తాబైన భాగ్యనగరి

- 109 దేశాల పోటీదారుల రాక.. సంప్రదాయ స్వాగతం
- రేపటి నుంచి గచ్చిబౌలిలో మిస్ వరల్డ్ పోటీలు
- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పేరిణి కళాకారిణులతో తొలి నృత్య ప్రదర్శన



తెలంగాణలో తొలిసారి జరగనున్న 72వ మిస్ వరల్డ్–2025 పోటీలు అటు దేశానికి, ఇటు మన రాష్ట్రానికి విశ్వవేదికపై విశిష్ట గుర్తింపును తీసుకురానున్నాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ జరూర్ ఆనా' (తెలంగాణకు తప్పకుండా రండి) అనే నినాదాన్ని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేస్తోంది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు అధికారికంగా

వివరాలు 2లో..

## ములుగులో మందుపాతర పేలుడు.. ముగ్గురు పోలీసుల మృతి!

- ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుడు ఘటన
- మావోయిస్టుల కోసం కూంబింగ్ చేస్తుండగా దుర్ఘటన
- కర్రెగుట్టల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో అడవుల్లో గాలింపు



ములుగు జిల్లాలో మావో యిస్టులు అమర్చినట్లు భావిస్తున్న మందుపాతర పేలిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు పోలీసులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు ధృవీకరించాల్సి ఉంది. వాజేడు మండల పరిధిలోని వెంకటాపురం మండల సరిహద్దుల్లో గల అటవీ ప్రాంతంలో ఈ సంఘటన

వివరాలు 2లో..

## గిరిజనులకు వరం.. ఇందిరా సౌరగిరి జలవికాసం

18న మన్ననూరులో ప్రారంభించనున్న సీఎం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించనున్న ఇందిరా సౌరగిరి జలవికాస పథకం గిరిజనులకు వరంగా మారనుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా

వివరాలు 2లో..

# మా జవాన్లు తలుచుకుంటే పాక్ ఉండదు

“మా దేశ సరిహద్దుల్లోకి చొచ్చుకు వచ్చిన ఉగ్రవాదులను ప్రోత్సహించిన పాకిస్థాన్ పాలకులారా... గుర్తుపెట్టుకోండి... మా వీర జవాన్లు తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ దేశం ఉండదు.. దొడ్డిదారిన దేశంలో ప్రవేశించి మా తల్లులు, ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేశారు.. భారతీయులపై దాడులు చేస్తామంటూ ఉగ్రవాదులు విర్రవీగారు... వారికి మద్దతు ఇచ్చిన మీకు, ముష్కరులకు ఆపరేషన్ సిందూర్ ద్వారా బుద్ధిచెప్పాం.. ఈ మహత్ కార్యక్రమం వెనుక 140 కోట్ల భారతీయులున్నారు. ఉగ్రవాదుల పీచమణిచే వరకూ ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం చేపట్టిన సంఘీభావ ర్యాలీలో త్రివర్ణ పతాకం చేతబూని ఆయన పాల్గొన్నారు. ముందుగా పోలీసులు, వేలమంది ప్రజలు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ కేడెట్లు తదితరులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయానికి చేరుకున్నారు. సాయంత్రం 6.45గంటలకు సీఎం రేవంత్ త్రివర్ణపతాకం పట్టుకుని బయటకు రాగా ఆయనను అనుసరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు... ఇలా అంతా సచివాలయం నుంచి నెక్లెస్‌రోడ్ రోటరీ వద్దకు చేరుకున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సచివాలయం నుంచి నెక్లెస్ రోటరీ వరకూ ర్యాలీ కొనసాగడంతో హుస్సేన్‌సాగర్ భావోద్వేగ సాగరంగా మారిపోయింది. ఇరవై నిమిషాలపాటు ర్యాలీలో నడిచిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతిచెందిన వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. నిమిషంపాటు మౌనం పాటించారు. అక్కడున్న వారందరి హృదయాలు భారమయ్యాయి.

పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతిచెందిన వారి చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, జూపల్లి తదితరులు

**దేశ భద్రత విషయంలో ఎక్కడా రాజీపడబోం**

నివాళి అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ పాకిస్థాన్ దుష్ట పన్నాగాలకు దీటైనరీతిలో భారత సైన్యం బుద్ధి చెబుతోందని అన్నారు. భారత ప్రజలంతా శాంతికాముకులని.. అది చేతగానితనం అనుకుంటే.. ఎవరైనా సరే వారి అంతుచూస్తామని, ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు నాలుగుకోట్ల మంది తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలుస్తారని వివరించారు. దేశ భద్రత విషయంలో ఎక్కడా రాజీపడబోమని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలు, పార్టీలు, జెండాలు, ఎజెండాలకు అతీతంగా దేశ ప్రజలంతా ఏకమవుతామని అన్నారు.

**మా సహనాన్ని పరీక్షిస్తే...**

“బ్రిటిష్ పాలకుల చేతుల్లో ఎన్నో చిత్రహింసలు ఎదుర్కొని శాంతియుత నిరసనల ద్వారా మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. అదేసమయంలో పాకిస్థాన్‌కు కూడా స్వేచ్ఛావాయువులు

పీల్చుకునే అవకాశం కల్పించాం. అప్పటి నుంచి ఇప్పటి వరకూ మనం పొరుగుదేశాలతో శాంతియుతంగా వ్యవహరిస్తుంటే.. పాకిస్థాన్ పాలకులు మనల్ని రెచ్చగొట్టేలా సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నారు. మా సహనాన్ని పరీక్షిస్తే..ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా మీకు సరైన సమాధానం చెప్పాం. మీరు మీ దుష్టపన్నాగాలు ఆపేంత వరకూ కొనసాగిస్తాం.. మా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీలు ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించారు” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

# పాక్ దాడులను అప్పటికప్పుడే తిప్పికొట్టాం

- మొదటి పేజీ తరువాయి

సాగిన ఈ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. పాక్ పైలట్‌ను భారత సైన్యం బందీగా పట్టుకుంది. పాక్ దుస్సాహసంపై జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సమీక్షించారు. అనంతరం ఆయన పూర్తి వివరాలను ప్రధాని మోదీకి తెలియజేశారు. పాక్ దాడి తర్వాత– ఫైసలాబాద్, సర్గోదాల్లోని ఆ దేశ రక్షణ వ్యవస్థలను భారత్ ధ్వంసం చేసింది. వాస్తవానికి బుధవారం రాత్రి నుంచీ దాడులకు ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడిచేయడానికి 15 లక్ష్యాలను ఎంచుకుంది. దీన్ని ముందుగానే పసిగట్టిన భారత్ ఇంటిగ్రేటెడ్ కౌంటర్ మానవ రహిత ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థ (గ్రిడ్ అండ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు)తో విజయవంతంగా అడ్డుకుంది. పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లోని గగనతల రక్షణకు సంబంధించిన రాడార్లను, వ్యవస్థలను భారత్ గురువారం ఉదయం ధ్వంసం చేసింది. పాక్ రాజధాని నగరం ఇస్లామాబాద్‌లో గురువారం సైరన్ల మోత మోగింది. అదే సమయంలో ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కార్యాలయంలో సమావేశం జరుగుతుండటం గమనార్హం. గురువారం రాత్రి పాక్ మళ్లీ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది.

జమ్మూ, ఉధంపూర్, అఖ్నూర్, పూంఛ్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్, పంజాబ్‌లోని పఠాన్‌కోట్, జలంధర్ లక్ష్యంగా పాక్ ఈ డ్రోన్లను ప్రయోగించింది.

సత్వారా, సాంబా, ఆర్ఎస్ పురాల్లో క్షిపణి దాడులకు పాక్ ప్రయత్నించింది.

జమ్మూ విమానాశ్రయం సహా పలు కీలక ప్రాంతాలవైపు డ్రోన్లు వచ్చాయి. దీంతో ప్రజలంతా వెంటనే ఇళ్లలోకి వెళ్లిపోయారు. దుకాణాలను మూసివేశారు. గగనతల రక్షణ వ్యవస్థ ఈ డ్రోన్లను విజయవంతంగా అడ్డుకుని కూల్చేసింది. జమ్మూ సిటీలో విద్యుత్తు సరఫరాను అధికారులు నిలిపేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థలు మూగబోయాయి. జమ్మూలో పలు సైనిక కేంద్రాలున్నాయి. విమానాశ్రయంవద్ద భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు.

జమ్మూ యూనివర్సిటీకి సమీపంలో 2 పాక్ డ్రోన్లను భారత్ ధ్వంసం చేసింది.

ఉరీలో పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడింది. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడులు చేయాలని టెర్రరిస్టులకు పాక్ ఐఎస్ఐ సూచించింది. దీంతో అనంత్‌నాగ్‌లోని ఖుంద్రూలో ఉన్న ఆయుధ డిపోవద్ద పేలుళ్లకు వారు పాల్పడినట్లు సమాచారం.

ఉద్రిక్తతల దృష్ట్యా అఖ్నూర్, కిశ్త్‌వాడ్, సాంబా సెక్టార్లలో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరాను నిలిపేశారు. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగిస్తున్నారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది.

హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్‌ను భద్రతా కారణాలరీత్యా అర్ధంతరంగా రద్దు చేశారు.

పలు రాష్ట్రాల్లో అధికారులకు సెలవులను ప్రభుత్వాలు రద్దు చేశాయి. విద్యా సంస్థలకు సెలవులిచ్చాయి.

దిల్లీలో ప్రజలు ప్రముఖ ప్రదేశాల్లో తిరగడాన్ని నిషేధించారు. ‘జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లను పాక్ డ్రోన్లు, క్షిపణులు లక్ష్యంగా చేసుకున్నాయి. వెంటనే వాటిని నిర్వీర్యం చేశాం. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు’ అని రక్షణశాఖ అధికార ప్రతినిధి గురువారం రాత్రి తెలిపారు.

# అందాల పోటీకి ముస్తాబైన భాగ్యనగరి

- మొదటి పేజీ తరువాయి

ప్రారంభమయ్యే వేడుకలు రాత్రి 8 గంటల వరకు కొనసాగుతాయి. వేడుకల్లో మన సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా కోస్గి, వరంగల్ ప్రాంతాలకు చెందిన 250 మంది కళాకారిణులతో పేరిణి నృత్య తొలి ప్రదర్శన ఉంటుంది. దీంతోపాటు గుస్సాడీ, ఒగ్గుడోలు, కోలాటం వంటి జానపద కళారీతులనూ ప్రదర్శించనున్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం వరకు 109 దేశాల నుంచి మిస్‌వరల్డ్ పోటీదారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరితోపాటు మిస్‌వరల్డ్ నిర్వాహక బృందం, సిబ్బంది కూడా వచ్చారు.

**జయజయహే తెలంగాణతో షురూ**

ప్రారంభ వేడుకల్లో మొదట రాష్ట్ర గీతం ‘జయజయహే తెలంగాణ’ను ఆలపిస్తారు. అనంతరం మిస్‌వరల్డ్ పోటీలను ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటిస్తారు. పోటీదారులను తెలంగాణ కళాకారులు గచ్చిబౌలి స్టేడియంలోకి తీసుకొస్తారు. ఖండాలవారీగా ఒక్కో దేశం వారిని పరిచయం చేస్తారు. మనదేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తా చివరలో వస్తారు. ఈ మేరకు గురువారం రిహార్సల్స్ ప్రారంభమయ్యాయి. శుక్రవారం కూడా కొనసాగనున్నాయి. ప్రారంభ వేడుక తర్వాత వివిధ దేశాల అందాల భామలంతా రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రదేశాలకు వెళతారు. ఈ నేపథ్యంలో... శంషాబాద్ విమానాశ్రయం సహా హైదరాబాద్ నగరాన్ని, నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, వరంగల్‌లోని వెయ్యి స్తంభాల ఆలయాన్ని, రామప్పగుడిని, చేనేత కేంద్రం చౌటుప్పల్‌ను ముస్తాబు చేస్తున్నారు. దిల్లీ, ముంబయి, చెన్నై తదితర ఎయిర్‌పోర్టుల్లోనూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో మనదేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతోపాటు అథెన్నా క్రాస్బీ(అమెరికా), ఎమ్మా మోరిసన్(కెనడా), వాలేరియా కాన్యావో(వెనిజువెలా) వంటి వారు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. పోటీదారుల్లో విద్యార్థులు, వైద్యులు, న్యాయవాదులు, సామాజికవేత్తలు, కళాకారిణులు, ఉద్యమకారిణులు ఉండటం గమనార్హం.

**పోటీలపై యుద్ధం నీడలు**

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాలే. ఈ నేపథ్యంలో కేంద్రం అభిప్రాయం ప్రకారం నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది.

విమాన సర్వీసులపై ప్రభావం.. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు.

## హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రానివ్వొద్దనే ‘హైడ్రా’ తెచ్చాం

దేశ రాజధాని దిల్లీలో కాలుష్యం పెరిగిపోయి జీవించలేని పరిస్థితి నెలకొంటున్నాయి. ఈ ఉపద్రవం నుంచి గుణపాఠం నేర్చుకోకపోతే నష్టం జరుగుతుంది. అందుకే అలాంటి నగరాల సరసన హైదరాబాద్ చేరకూడదనే ఉద్దేశంతోనే.. ఎవరెన్ని విమర్శలు చేసినా ఆక్రమణలను నియంత్రించదలచుకున్నాం” అన్నారు.

**చెరువులు కనుమరుగైతే.. మనుగడ ఉండదు**

“మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలి. చెరువులు కనుమరుగైతే మనకు మనుగడ ఉండదు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న నగరాన్ని కాపాడుకొనేందుకు హైడ్రా ఉపయోగపడుతుంది. మంచి పరిపాలన అందించేందుకు రాజ్యాంగాన్ని 76 ఏళ్లలో రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించుకున్నాం. నగరాభివృద్ధి కోసం కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు అప్పటి నిజాం సర్కార్‌ను కదిలించింది. కకావికలంగా మారిన హైదరాబాద్‌ను చూసి నాటి నిజాం కన్నీరు పెట్టుకున్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు మళ్లీ రావొద్దని భావించారు. గొప్ప ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి హైదరాబాద్‌లో మూసీపై డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారు. పాతబస్తీ అంటే.. వెనుకబడిన ప్రాంతంగా పేరు స్థిరపడిపోయింది. ఓల్డ్ సిటీ అంటే.. ఒరిజినల్ సిటీ అని భావించి అభివృద్ధి చేయాలని నిర్ణయించాం” అన్నారు.

**హైడ్రా.. ప్రజల ఆస్తులను రక్షించేది**

“హైడ్రా అంటే.. ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారు. హైడ్రా అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులను రక్షించేది. చిన్న వర్షం వస్తే.. నగరంలో కాలనీలు మునిగిపోతున్నాయి. పేదల కాలనీలకు వెళ్లే దారులను పెద్దలు ఆక్రమిస్తున్నారు. కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీల రోడ్లను హైడ్రా రక్షిస్తోంది. వర్షం వస్తే.. రోడ్లపై కూలిన చెట్లను హైడ్రా నిమిషాల్లోనే తొలగిస్తోంది. లేక్‌వ్యూ ఫేస్‌తో చెరువుల పక్కన కొందరు ఫామ్‌హౌస్‌లు, గెస్ట్ హౌస్‌లు నిర్మించుకున్నారు. వాటి నుంచి వ్యర్థాలు, మురుగునీటిని చెరువుల్లోకి వదులుతున్నారు. చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయం. వరదనీరు ప్రవహించాల్సిన నాలాలపై ఇళ్లు, అపార్టుమెంట్‌లు వెలిశాయి. మూసీ పక్కన పడుకుంటే అక్కడ కష్టాలు ఎలా ఉంటాయో ఆ నేతలకు తెలుస్తాయి” అన్నారు.

**భాజపా చేస్తే ఒప్పు.. మేం చేస్తే తప్పా?**

“మూసీని ప్రక్షాళన చేసి నగరవాసులకు మంచి జీవితం ఇవ్వాలని భావించాం. భాజపా ప్రభుత్వం గంగా నది, యమునా నదిని ప్రక్షాళన చేయలేదా? నదుల ప్రక్షాళన భాజపా చేస్తే ఒప్పు.. మేం చేస్తే తప్పా? మోదీ, యోగి చేస్తే గొప్ప.. తెలంగాణ ప్రజలు చేసుకుంటే తప్పా? మూసీలో ఆక్రమణలు తొలగిస్తే రియల్ ఎస్టేట్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధి పనులు చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారు. ఐఎంజీ భారత్ అనే సంస్థ చేతిలో ఉన్న 400 ఎకరాల భూములను మేం కాపాడాం. 400 ఎకరాలు ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉంటే గత ప్రభుత్వం పదేళ్లు పట్టించుకోలేదు. మా ప్రభుత్వం కోర్టులో పోరాడి 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. ఈ భూముల్లో కంపెనీలు నిర్మిస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని భావించాం. నగరం అభివృద్ధి కాకుండా, కొత్త ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారు” అని విమర్శించారు.

## పాక్ మిసైల్ దాడులకు ప్రయత్నించింది.. మేం కూడా అదే రేంజులో బదులిచ్చాం

- మొదటి పేజీ తరువాయి

వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీ వెల్లడించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీవోకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి విజయవంతం కాగా, ఈ సాహసోపేత ఆపరేషన్ కు ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి, వాయుసేన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ నేతృత్వం వహించారు. ఆపరేషన్ అనంతరం వారిద్దరూ మీడియా ముందుకు వచ్చి బ్రీఫింగ్ ఇచ్చారు. ఇవాళ, పాక్ పై ఆపరేషన్ సిందూర్ 2.0 అనంతరం వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీ మరోసారి మీడియా ముందుకు వచ్చారు.జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాకిస్థాన్ సైన్యం తన దుందుడుకు చర్యలను మరింత తీవ్రతరం చేసిందని, అకారణంగా జరుపుతున్న కాల్పుల కారణంగా ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులతో సహా మొత్తం 16 మంది అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పాకిస్థాన్ దుశ్చర్యలకు భారత సైనిక దళాలు ధీటుగా ప్రతిస్పందించా యని వారు తెలిపారు.“జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, మేంధార్ మరియు రాజౌరి సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలు లేకుండానే మోర్టార్లు, భారీ శతఘ్నులతో కాల్పుల తీవ్రతను గణనీయంగా పెంచింది” అని తెలిపారు. ఈ కాల్పుల వల్ల అమాయకులైన పౌరులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాకిస్థాన్ సైన్యం జరుపుతున్న ఈ అకారణ కాల్పులను అడ్డుకోవడానికి, వారి మోర్టార్ మరియు శతఘ్నుల దాడులను నిలువరించడానికి భారత్ తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతిస్పందించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. “పాకిస్థాన్ నుంచి వస్తున్న కాల్పులను ఆపడానికే భారత సైన్యం చర్యలు తీసుకుంది” అని వివరించారు.అయితే, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకూడదనే నిబద్ధతతో భారత సాయుధ దళాలు ఉన్నాయని పునరుద్ఘాటించారు. “పాకిస్థాన్ సైన్యం సంయమనం పాటిస్తూ, ఒప్పందాలను గౌరవిస్తే, మేము కూడా ఉద్రిక్తతలను పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోము” అని పేర్కొన్నారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని, అయితే దేశ సార్వభౌమత్వాన్ని, పౌరుల భద్రతను కాపాడుకోవడంలో రాజీపడే ప్రసక్తే లేదని పరోక్షంగా హెచ్చరించారు.

# దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి

పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదా డి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు చోటుచేసుకుంటున్నాయి. నిన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన భారత్, నేడు పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై విరుచుకుపడింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ, గుజ్రాన్‌వాలా సహా మొత్తం 12 నగరాలపై డ్రోన్లు కలకలం రేపాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ఎంపీ ఒకరు వారి పార్లమెంటులో ఒకింత కన్నీటి పర్యంతమయ్యారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పాకిస్థాన్ పార్లమెంట్‌లో సదరు పార్లమెంట్ సభ్యుడు కన్నీటిపర్యంతమైన దృశ్యాలు సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యాయి.

సదరు ఎంపీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ, “దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి. మిమ్మల్ని వేడుకుంటున్నాను” అని రోదిస్తూ అభ్యర్థించారు. “ఇది మా తప్పిదమో, మా లోపమో, లేదా మరేదైనా కారణమో తెలియదు కానీ, ప్రస్తుతం మమ్మల్ని అన్నిచోట్లా నిందితుల్లా పరిగణిస్తున్నారు. మనమందరం దేవుడిని క్షమాపణ కోరాలి” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నైపుణ్య శిక్షణ.. ఉద్యోగావకాశాలు

- మొదటి పేజీ తరువాయి

ఉన్న 3 వేలకు పైగా కంపెనీలు.. శిక్షణ పొందినవారిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకొని ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి. విద్యా సంస్థలకు.. పరిశ్రమలకు మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఈ ఒప్పందం దోహదపడుతుందని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో శ్రీధర్‌బాబు సమక్షంలో జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి టి.కిషన్‌కుమార్‌రెడ్డి.. టీసీఎస్ అయాన్ బిజినెస్ హెడ్(స్కిల్ ఎడ్యుకేషన్) స్మృతి ముల్యే ఎంఓయూపై సంతకం చేశారు. టీసీఎస్ అయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి రామస్వామి టెలికాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

**మైలురాయిగా నిలుస్తుంది..**

గ్రామీణ యువతకు ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించడంలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని మంత్రి చెప్పారు. “భారతీయ యువతలో ఉద్యోగ నైపుణ్యాలు.. 2023లో 44.3 శాతం నుంచి 2024లో 42.6 శాతానికి తగ్గడం ఆందోళన కలిగించే అంశం. సగం మంది గ్రాడ్యుయేట్లు కూడా ఇప్పుడు ఉద్యోగ మార్కెట్‌లో డిమాండ్లకు తగ్గట్టుగా సిద్ధంగా లేరు. ఇది విద్యార్థులు, విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వం పనితీరును ప్రభావితం చేస్తుంది. రాష్ట్రంలో ఈ పరిస్థితి రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. టీసీఎస్ అయాన్‌తో కలిసి మంథని జేఎన్‌టీయూలో విద్యార్థులకు అవసరమైన సాంకేతిక శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలకు పోటీపడేలా సిద్ధం చేస్తున్నాం. ఈ సంస్థకు అనుబంధంగా ఉన్న 3 వేలకు పైగా కంపెనీల్లో వారికి ఉద్యోగావకాశాలూ లభిస్తాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ‘యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ’ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాం” అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సలహాదారు సాయికృష్ణ, టీసీఎస్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## మిర్చి క్వింటాకు రూ.10,374

- మొదటి పేజీ తరువాయి

సాయంగా అందిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈమేరకు ఆయన గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. “రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఎక్కువగా మిర్చి సాగుచేస్తారు. సాగు ఖర్చులకన్నా మార్కెట్ ధర తక్కువగా ఉన్నందున రైతులు నష్టపోతున్నారని ఏప్రిల్ 4న కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాసి ఆదుకోవాలని కోరాను. అందుకు స్పందించిన కేంద్ర వ్యవసాయశాఖ 2024–25లో తెలంగాణలో ఉత్పత్తి అయిన 6,88,540 మెట్రిక్ టన్నుల్లో 25 శాతానికి ఎంఐఎస్ వర్తింపజేస్తామని హామీ ఇచ్చింది. మార్కెట్–విక్రయ ధరల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలుత రాష్ట్రప్రభుత్వం రైతుల ఖాతాలో జమచేస్తే కేంద్రం అందులో 50% మొత్తాన్ని రాష్ట్రాలకు తిరిగి చెల్లిస్తుంది. ఈ పథకాన్ని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు 50% చొప్పున భరించాల్సి ఉంటుంది. ఏపీఎంసీల్లో విక్రయించే మిర్చికి మాత్రమే ఈ పథకం కింద ప్రయోజనం లభిస్తుంది. కొన్నిచోట్ల దళారులు క్వింటా మిర్చిని రూ.5–6 వేలకే కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నట్లు తెలియడంతో కేంద్రం ఈ మేరకు చొరవ తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై దృష్టిసారించి మిర్చి రైతులకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి” అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంఐఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పథకాన్ని తెలంగాణలో అమలుచేయడానికి కేంద్రం సంసిద్ధత వ్యక్తంచేసిందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర వ్యవసాయశాఖ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు చెప్పారు.

# గిరిజనులకు వరం.. ఇందిరా సౌరగిరి జలవికాసం

- మొదటి పేజీ తరువాయి

మన్ననూరులో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 18న ఈ పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి గురువారం ఇందిరా సౌరగిరి జల వికాసం పథకంపై అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. “గిరిజనులకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను పూర్తిస్థాయిలో సాగులోకి తీసుకురావాలి. వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో రూ.12,600 కోట్లతో ఈ పథకాన్ని చేపడుతున్నాం. వచ్చే ఐదేళ్లలో 2.10 లక్షల మంది రైతులకు 6 లక్షల ఎకరాల్లో సాగునీటిని అందించడానికి సౌరగిరి జలవికాస పథకం ఉపయోగపడుతుంది. దేశంలోని ఏ రాష్ట్రం కూడా పోడు భూములను సాగు చేసుకోవడానికి భారీగా నిధులు కేటాయించలేదు. ప్రభుత్వం ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో జల వనరుల కోసం జియోలాజికల్ సర్వే, బోర్లు వేయడం, సోలార్ పంపుసెట్లు బిగించడం, ప్లాంటేషన్, డ్రిప్ ఏర్పాటు తదితర పనులను చేపడుతుంది. అవకాడో, వెదురు, దానిమ్మ, డ్రాగన్, అంజీర్ వంటి పంటల సాగు, ప్రకృతిసిద్ధమైన సేద్యంపై గిరిజనులకు అవగాహన కల్పించాలి. పథకం అమలులో ఐటీడీఏ ప్రాజెక్టు, విద్యుత్తు, ఉద్యాన శాఖల అధికారుల పాత్ర కీలకం” అని భట్టి పేర్కొన్నారు. సమీక్షలో ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, వ్యవసాయ, గిరిజన సంక్షేమ శాఖల కార్యదర్శులు రఘునందన్‌రావు, శరత్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ములుగులో మందుపాతర పేలుడు.. ముగ్గురు పోలీసుల మృతి!

- మొదటి పేజీ తరువాయి

చోటు చేసుకుంది. నిషేధిత మావో యిస్టు పార్టీ కార్యకలాపాల నేపథ్యంలో పోలీసులు ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలిందని సమాచారం.ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో నిన్న భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీస్థాయిలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో, మావోయిస్టుల కదలికలు పెరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు, సరిహద్దు ప్రాంతాలతో పాటు ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. వెంకటాపురం పరిసర అటవీ ప్రాంతంలో చేపట్టిన ఈ కూంబింగ్ ఆపరేషన్ సందర్భంగానే ఈ మందుపాతర పేలుడు సంభవించింది.

## గంజి శంకర్ రెడ్డిని పరామర్శించిన ఇంచార్జి దద్దాల



**న్యూస్ ఇండియా కనిగిరి మే08:**కనిగిరి మండలం చాకిరాల పంచాయతీకి చెందిన లివైసీపీ నాయకుడు గంజి శంకర్ రెడ్డి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు.. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం,సూరసాని మోహన్ రెడ్డి, కటికల వెంకటరత్నం,సైకం ఏడుకొండలు రెడ్డి,ముల్లంగి శ్రీహరిరెడ్డి, గంజి వెంకటేశ్వర రెడ్డి, రామణ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత పై రాణి రుద్రమ ఫైర్

- ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి



**న్యూస్ ఇండియా:నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరి సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి మాట్లాడుతూ...ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం,సుజాత తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఆపరేషన్ సింధూర్ పై యావత్ ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటే
సుజాతలాంటి కొంతమంది అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలుదేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు.26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు.?ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం తెలిపింది. కానీ..!రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా? ప్రశ్నించారు. సీఎం నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మౌనమేల?సీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అని సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాం అన్నారు.ఒక మహిళగా ఉండి మహిళలు చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్ ను ఎగతాళి చేయడం దుర్మార్గం,
దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు బావి లో పడి మృతిచెందిన అబ్బాయి...

విషాదంలో రాళ్ళదొడ్డి గ్రామం....



**న్యూస్ ఇండియా, ఎమ్మిగనూరు టౌన్, మే 08,**కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు మండల పరిధిలోని రాళ్లదొడ్డి గ్రామం లో నివసించే బోయ రామకృష్ణ, బోయ అనసూయ దంపతుల కుమారుడు బోయ శ్రీను 14 సం, లు అబ్బాయి ప్రమాదవశాత్తు బావి లో పడి మృతిచెందాడు. విగత జీవిగా పడివున్న కుమారుడు ని చూసిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల అర్ధనాదాలు మిన్నంటాయి. దీంతో గ్రామం లో విషాదచాయలు అలుముకున్నాయి.ఈ ఘటన పై గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జోనల్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి ( మే 08) : న్యూస్ ఇండియా ప్రతినిధి కే.వినోద్ కుమార్:**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి
శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నూతనంగా నియమింపబడిన హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. గచ్చిబౌలి డివిజన్ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అసంపూర్ణంగా ఉన్న పనులను తక్షణమే



పునఃప్రారంభించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాలని కమిషనర్ ని కోరారు. ముఖ్యంగా చెరువుల అభివృద్ధి, పార్కుల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరచడంలో సమన్వయంతో పనిచేయాలని కోరుతూ, అభివృద్ధి పట్ల సంకల్పంతో ముందుకెళ్లే దిశగా కమిషనర్ తో పరస్పర సహకారం కొనసాగించాలని పేర్కొన్నారు.

## హైదరాబాద్ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్ ను ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి ( మే 08) : న్యూస్ ఇండియా ప్రతినిధి కే.వినోద్ కుమార్**

మియాపూర్ లో ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన

పుస్తకప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన పీఏసీ చైర్మన్


తెలంగాణ బుక్ ట్రస్ట్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైదరాబాద్‌లోని మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ ను వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించిన పోస్టర్.
ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని , ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని తెలియజేశారు. హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని
పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని
శేర్‌లింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకాకుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉంది" అని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పాలుపంచుకుని బుక్‌ఫెయిర్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, మల్లయ్య, నరేష్ తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప కి ప్రత్యేక అభిషేకాలు

**న్యూస్ ఇండియా:నర్సంపేట:**స్థానిక నర్సంపేట పట్టణం యందు శ్రీశ్రీ ధర్మసస్ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని అయ్యప్ప కి ఘనంగా అభిషేకం అన్నదానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ తొలిసారిగా 2025 సంవత్సరంలో ఐదవ మాసం ఉత్తరాషాడ నక్షత్రం అయ్యప్ప జన్మ నక్షత్రంగా భావించుకొని భక్తులు కుటుంబ సమేతంగా 11 వేల రూపాయల ఖర్చుతో అభిషేకంలో పాల్గొనడం చాలా ఆనందకరంగా భావిస్తూ దాత తమ గోత్రనామాలచే అర్చనలో భాగంగా ఆలయం నుండి నూతన వస్త్రాలు స్వీకరించి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి భక్తులు కరచాల ధ్వనుల శరణు ఘోష నాట్యంతో స్వామిని అధిష్టానం చేయగా పంచామృతం వివిధ రకాల పండ్లు చక్కెర ఆవు పాలు తేనె బెల్లంతో అభిషేకం చేయగా పసుపు,కుంకుమ,చందనం, విభూది,లచే అభిషేకం చేస్తూ నూతన వస్త్రంతో పుష్పాలు అలంకరణ చేయగా 18 జ్యోతులతో స్వామివారికి నైవేద్యం స్వీకరింప చేయగా భక్తులు అన్నదానంలో పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు పడిపూజ దాత పబ్బా శ్రీనివాస్ సుజన శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, సైఫా సురేష్ చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్,గుప్తా శ్రీరాం, ఈశ్వరయ్య గుప్తా, బండారుపల్లి చెంచారావు, చెకిలం కృష్ణమూర్తి,పాలకుర్తి శ్రీనివాస్,దొడ్డ వేణు మనోహర్ మల్యాల రాజు,ప్రవీణ్, సాత్విక్,కార్తికేయ, లక్ష్మీనారాయణ, వేణుగోపాల్ ఆలయ అర్చకులు గురుస్వాములు కమిటీ బృందం గందె సంజీవరావు బొట్ల నాగరాజు తివారి ఫ్రాన్స్ శివ అంకిత్ భజన మండలి కళ్యాణ రాముడు బృందం గుమస్తా దేశి రాము భక్తులు నర్సంపేట చుట్టుపక్కల గ్రామాల ఆంజనేయ స్వామి మాలదార స్వాములు పలు గ్రామాల భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి.



**శేరిలింగంపల్లి ( మే 08) : న్యూస్ ఇండియా ప్రతినిధి కే.వినోద్ కుమార్ :**శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజేఆర్ నగర్ నివాసి అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, వారికి మంజూరు అయిన రూ.60,000 ల చెక్కును నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితురాలికి అందచేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్..
ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,నాయకులు పట్వారీ శశిధర్,సంగమేష్,ముజీబ్,సుధాకర్,రత్నం,కిరణ్,కువ ార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం.. మహాదానం

- అత్యవసర పరిస్థితుల్లో శస్త్ర చికిత్స జరుగుచున్న ఒక మహిళకు రక్త దానం చేసిన సురక్ష సేవా సంఘం సభ్యులు..
- దాతల ను అభినందించిన సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్..






**ఎల్బీనగర్, మే 08 న్యూస్ ఇండియా ప్రతినిధి:**
అత్యవసర పరిస్థితుల్లో.. శస్త్ర చికిత్స జరుగుతుందని... చికిత్స కు రక్తం అవసరమని... సురక్ష సేవా సంఘం కు విజ్ఞాపణ వచ్చింది... వెంటనే స్పందించిన సురక్ష సేవా సంఘ సభ్యులు... ఆంధ్రప్రభ పాత్రికేయులు నామ ఆంజనేయులు, ముత్తూట్ ఫైనాన్స్ ఆపరేషన్స్ మేనేజర్ హరికృష్ణ గౌడ్ స్పందించి సకాలంలో ఆసుపత్రికి చేరుకుని.. రక్త దానం చేయడం జరిగింది. దాతలకు సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్ అభినందించారు.


న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# జమ్మలమడకలో ఘనంగా ఇంచార్జి దద్దాల ముందస్తు జన్మదిన వేడుకలు



**న్యూస్ ఇండియా కనిగిరి మే08:**కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారి పుట్టినరోజు ఈనెల 10వ తేది సందర్భంగా కనిగిరి మండలం జమ్మలమడకలో గురువారం ముందస్తుగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారిని దుశ్శాలువతో, పూల దండ తో ఘనంగా సన్మానించారు.అనంతరం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు మధ్య కేక్ కటింగ్ చేసి ముందస్తుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల అందరికీ ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,గోబ్బిళ్ల శ్రీను,సర్పంచ్ పాశం కొండయ్య,మితికాల తిరుపతయ్య,మాజీ సర్పంచ్ బత్తుల నాగయ్య,నల్లదిమ్మి వెంకటరెడ్డి,మితికాల శ్రీను యాదవ్,మితికాల పెద నరసింహులు, నల్లదిమ్మి మహేంద్ర, పల్లా కోటయ్య, మితికాల నాగేంద్ర,బొలిగొర్ల గిరిబాబు, బత్తుల మాల్యాద్రి,దాసరి నాని,శివారెడ్డి,మడతల వెంకటేశ్వర్లు రెడ్డి,ఈర్ల శ్రీను,కంటూ కేశవ, మోటు మరియు గ్రామ వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**న్యూస్ ఇండియా, ఎమ్మిగనూరు మే 08,**నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ విద్యార్థి విభాగ నాయకుడు సోమనాథ్ యాదవ్ తమ్ముడు హరినాథ్ యాదవ్ వివాహ వేడుకలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి కె. గడ్డం లక్ష్మి నారాయణ రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి , నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ,కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి , మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్ , నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడు చాంద్ భాష, సాక్షి హేమంత్ ,బుట్టా రేణుక పిఏ సందీప్ ,సుధాకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వీరభద్ర దేవాలయ పునర్నిర్మాణం కోసం ఆర్థిక సాయం



**న్యూస్ ఇండియా పెబ్బేర్ :** పెబ్బేరు మండల్ సుగురు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కర్నూల్ (కల్లూరు) స్థానికులు జీ. కనకేశ్వరప్ప, శివకామేశ్వరి దంపతులు....పెబ్బేరు మండలం సూగూరు గ్రామలో గల శ్రీ వీరభద్ర స్వామి వారి దేవాలయ పూనః నిర్మాణంలో ఆర్థికంగా సహకరించేందుకు సూగూరు గ్రామాన్ని సందర్శించి నగదు రూపేణ ? 50,116/- బునాదిపూర్ భద్రయ్య 5,116/-, %ఖ% . స్వామి ? 2,116/-,విరేష్ ఆచారి 1,116/-, ఈ మొత్తాన్ని నగదు రూపేణ శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు. పెద్దికొట్ల కి అందించి, దేవాలయ నిర్మాణానికి ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భాన ఆర్థిక సహాయం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు .

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.....





- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**ఖమ్మం, మే -08: న్యూస్ ఇండియా తెలుగు.** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపాలిటీ బిజెపి పార్టీ నూతన అధ్యక్షులుగా తోట నరేష్ పటేల్

**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక మే 8 ( మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నరేష్ )**మేడ్చల్ మల్కాజ్గిరి రూరల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా తోట నరేష్ పటేల్ ని మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ నియమించినట్టుగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా మన ప్రియతమ నేత మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ని గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. అదేవిదంగా రాష్ట్ర బిజేపీ మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి (పెద్ది)మోహన్ రెడ్డి , మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడ్డి ,మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి గార్లను మర్యాదపూర్వకముగా కలిసి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా తోట నరేష్ మాట్లాడుతూ నాకు దమ్మాయిగూడ మున్సిపల్ బిజెపి అధ్యక్షులుగా ఈ అవకాశాన్ని కల్పించినందుకు తనపై నమ్మకం ఉంచి తనకిచ్చిన బాధ్యతను సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి షాయశక్తుల కృషి చేస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి తొడ్పడతానని తెలియజేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మీకు ఇచ్చిన బాధ్యతని సక్రమంగా వినియోగించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మార్గనిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్, బీజేవైఎం కార్యదర్శి విక్రమ్ సింగ్,శేఖర్ చారి, జిల్లా ఓబీసీ మోర్చా కృష్ణ, బిలకంటి దర్మేందర్, బిజెపి 7వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డీ, పద్మావతి, బిజెపి సీనియర్ నాయకులు చక్రపాణి, రగునాథ్ సింగ్, లక్ష్మారెడ్డి, భూత్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, డాక్టర్ బాలయ్య, డాక్టర్ ఆంజనేయులు కుమార్, ఆనంద్, వెంకటేశ్వర్లు, చిరంజీవులు, రవీందర్ రెడ్డీ, ప్రభాకర్, లింగా సంతోష్, సుధాకర్, ప్రణీత్, పూర్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## మీకు ఓట్లు వేసిన పేదలను కొంచెం పట్టించుకోండి..

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ..




**ఎల్బీనగర్, మే 08, న్యూస్ ఇండియా ప్రతినిధి:**అబ్దుల్లాపూర్మెట్ మండలం, రావి నారాయణ రెడ్డి కాలనీ పేస్ 3 లో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన గుడిసెలను గురువారం సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని.. తమ సర్టిఫికెట్స్ కాలిపోయాయని బాధితులు తమ గోడును నారాయణకు తెలియజేశారు. పలువురు దాతలు ఇచ్చిన బకెట్లు, దుప్పట్లు, టవల్స్ ను వారు అగ్ని ప్రమాద బాధితులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడతూ... అగ్ని ప్రమాదంలో గుడిసెలు కాలిపోవడం బాధాకరమని అన్నారు. ప్రమాద బాధితులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు వారికీ ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. అందాల పోటీలకు వచ్చిన యువతులు వారి అందాలను చూపించి వెళ్లి పోతారని, వాళ్ళు మీకు ఓట్లు వేయరని సీఎం ఆయన రేవంత్ రెడ్డి కి తెలియజేస్తు..అందాల పోటీలపై పెట్టిన శ్రద్దను పేదల బతుకులు మార్చడంపై పెట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన



**ఖమ్మం, మే 08: న్యూస్ ఇండియా తెలుగు.**
ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం మండలం, మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసుకోవడం ఎంతో సంతోషం:- వ్యవసాయశాఖ మంత్రి లిశ్రీ తుమ్మల నాగేశ్వరరావు
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం.
విద్య, వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాము. పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి 5,950 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూపాయలు 11,482 కోట్లు ఖర్చు చేసింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయి. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నాము:- ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క, ఈ కార్యక్రమంలో సహచర మంత్రులు దామోదర రాజనర్సింహ గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ టీడీపీ పార్టీ సంస్థాగత కమిటీల నియామక ప్రక్రియను నిర్వహించిన....

ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.





**న్యూస్ ఇండియా, ఎమ్మిగనూరు టౌన్, మే 08,**ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ సంస్థాగత కమిటీల నియామక ప్రక్రియను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా నందవరం మండలం మాచాపురం, నది కైరవాడి గ్రామల కమిటీ, ఎమ్మిగనూరు పట్టణంలోని 29వ వార్డు కమిటీల అధ్యక్షులు, సభ్యులు నియమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరునాళ్ళ ప్రాంతాన్ని పరిశీలించిన సిఐ,ఎస్ఐ



న్యూస్ ఇండియా హనుమంతుని పాడు మే08:హనుమంతునిపాడు మండలం చిన్న గొల్లపల్లి గ్రామంలో జరుగు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరునాళ్ళ సందర్భంగా కనిగిరి సి ఐ ఖాజవలి,హనుమంతునిపాడు మండల ఎస్ ఐ కె.మధుసూదన్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరునాళ్ళ ప్రాంతంలో ఎలాంటి ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆలయ కమిటి సభ్యులకు సూచించారు.

## హక్కుల సాధన కోసం సమ్మె నోటీసు ఇచ్చిన ఆశా కార్యకర్తలు

న్యూస్ ఇండియా హనుమంతునిపాడు మే08:ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆశా కార్యకర్తలు తమ హక్కుల కోసం పాల్గొననున్నట్లు ఇందుకోసమై ముందస్తుగా సమ్మె నోటీసును హనుమంతుని పాడు ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ దార్ల సందీప్ ఇచ్చినట్లు ఆశా కార్యకర్తల మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు యు.లక్ష్మీదేవి వి.దేవమ్మలు తెలిపారు.ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు సుప్రీంకోర్టు సూచించిన ప్రకారం కనీస వేతనం 26000 ఇవ్వాలని నాలుగు లేబర్ కోట్లు రద్దుచేసి కార్మిక చట్టాలను పరిరక్షించాలని అర్హత కలిగినటువంటి ఆశలను ప్రమోషన్ ద్వారా ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని రికార్డ్స్ సెల్ ఫోను సిమ్ రీఛార్జి ప్రభుత్వమే భరించాలని టిఏడిఏలు తప్పక చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వీరు డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఒప్పంద జీవోలను అమలు చేయాలని ప్రభుత్వాంగ సంస్థలను ప్రైవేటు కరణ ఆపాలని 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆరోగ్య సంక్షేమ రంగానికి జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయించాలని ఆశాలను పర్మినెంట్ చేసి ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి కనీస సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి రూతమ్మ, కొదమల్ల రూపమా,బాల చెన్నమ్మ, ప్రశాంతి,చాముండేశ్వరి,రమణమ్మ, కమలమ్మ, రజిని, ప్రమీల,రోజని,మంగమ్మ, దేవమ్మ,లోయసమ్మ, గురవమ్మ, లక్ష్మీదేవి ,అన్నమ్మ,చిన్నమ్మి, ఎలిజిబెత్ రాణి మిరియమ్మ, కెజియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు అబివృద్ధి పథంలో నడువాలన్న, పరిశుద్ధ కార్మికులే ముఖ్యం...

- తుర్కయంజల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్..



ఇబ్రహీంపట్నం, మే 8, న్యూస్ ఇండియా ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పరిశుద్ధ కార్మికులకు (%ఖమీా%) కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో పేత్తుల్లా, కప్పాడు, ఎలిమినేడు, పోచారం, దండుమైలారం, తుర్కగూడం, చింతూల్లా, ధర్మాన్నగూడం గ్రామాలలో దుస్తులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలు ఆరోగ్యాంగా ఉండాలన్న, గ్రామాలు మున్సిపాల్టీలు అబివృద్ధి పథంలో నడువాలన్న, పరిశుద్ధ కార్మికులు ముఖ్యం అని అందుకే మా కుమారుడు కొత్తకుర్మ యశ్వంత్ వివహం సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ప్రతి పరిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణి చేసి వివాహానికి ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మరియు కాలే రమేష్ సంతోష్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ సాయి వైన్ షాప్ లో నగదు చోరీ

చౌటుప్పల్, మే 8,న్యూస్ ఇండియా :యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ సాయి వైన్ షాప్ లో 30 వేల రూపాయలు నగదు చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... చౌటుప్పల్ పట్టణం కంఠమహేశ్వర కాలనీకి చెందిన దేశగాని వెంకన్న (53) గత 6 సంవత్సరాలుగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఆరెంజ్ సూపర్ మార్కెట్ పక్కన ఉన్న శ్రీ సాయి వైన్స్ షాప్ లో క్యాషియర్ గా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 7వ తేదీ బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో షాపు మూసి ఇంటికి వెళ్ళాడని, తిరిగి మరుసటి రోజు 8వ తేదీ గురువారం సుమారుగా ఉదయం 10 గంటలకు మళ్లీ దుకాణం తెరవడానికి తిరిగి వచ్చినప్పుడు దుకాణం ఇనుప గ్రిల్స్ పగలగొట్టబడి, కౌంటర్ నుండి సుమారు 30 వేల రూపాయల నగదును కనిపించకుండా పోయిందని విషయాన్ని గుర్తించిన క్యాషియర్ దేశగాని వెంకన్న గురువారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాగ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల హక్కుల సాధనకు సమ్మె నోటీసును....

- మున్సిపల్ కమిషనర్ కు అందజేత...
- మే 20 నుండి 22వరకు సమ్మె.....ఏఐటీయుసి




న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు టౌన్, మే 08,రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధనకు సమ్మె చేస్తున్నట్లు అలాగే కార్మికులను రెగ్యులర్ చేయడంతో పాటు 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసీ) నాయకులు ఎల్లప్ప , ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు.గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల కు ఇచ్చిన హామీలు ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయుసి, సిఐటియు, ఐఎఫ్టీయు, ఏఐఎఫ్టీయు, యుటీయుసి ఆధ్వర్యంలో మే 20 నుండి మే 22 వ తేదీ వరకు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు సమ్మె చేసిన సందర్భంగా ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేము అధికారంలోకి వచ్చాక మిమ్ములని రెగ్యులర్ చేసి పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని అలాగే కారుణ్య నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు.కాని ఇప్పటి వరకు అయిగతి లేదు.అప్కాస్ ను రద్దు చేసి ప్రవేట్ ఏజెన్సీ కు ఇస్తామని మార్చి నెలలో రాష్ట్ర క్యాబినెట్ లో తీర్మానం చేశారు.దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. సమ్మెలో పాల్గొనీ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, ఏఐటీయుసీ నాయకులు కే తిమ్మగురుడు, వీరేష్,నరసింహులు,నాగరాజు,రవి,సోమన్న పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ జిల్లా నాయకుని పుట్టినరోజు వేడుకలు



న్యూస్ ఇండియా రిపోర్టర్ గౌర్రె భరత్ గూడూరు : గురువారం రోజున గూడూరు మండలం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్ మనోజ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బుడిగే సతీష్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నీలం వినయ్ బోడ మనోజ్ ఎల్లంకి వినయ్ సదిరాం విష్ణు,సాయి,రాజు,విష్ణు, శివ రాజేష్,పందు వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు

## మెగా టెక్స్ టైల్ పార్క్ ను చేనేత కళాకారుల భాగస్వామ్యం తోనే అభివృద్ధి చేయాలి....



- వైసీపీ నాయకుల డిమాండ్.

న్యూస్ ఇండియా, ఎమ్మిగనూరు టౌన్, మే 08,కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు లో బనవాసి దగ్గర ఏర్పాటు చేయబోయే మెగా టెక్స్ టైల్ పార్క్ ను చేనేత కళాకారుల భాగస్వామ్యం తోనే అభివృద్ధి చేయాలని పట్టణంలోని స్థానిక శిల్పా ఎస్టేట్ లో గల వైఎస్సార్సీపీ కార్యాలయం నందు గురువారం వైఎస్సార్సీపీ చేనేత నాయకులు కామర్తి నాగేశప్ప, శివ ప్రసాద్, మాచాని వెంకటేష్,కరే రాము, బుట్టా రఘువీర్, మాచాని రఘు, గడిగే చంద్ర, మాచాని నవీన్ తదితరులు పాల్గొని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ చేనేత నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు లో చేనేత కళాకారులకు మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు ను స్వాగతిస్తున్నామని,పూర్తిగా మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు ను పూర్తి చేస్తారని కూటమి ప్రభుత్వం పై నమ్మకం లేదన్నారు. టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటు పై చేనేత కళాకారులకు పలు సందేహాలు ఉన్నాయని,వీటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉందన్నారు. 2014 లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి తో నేను కూడా ఒకే వేదికపై టెక్స్టైల్స్ పార్కు పై చర్చించాం.కేవలం 3 ఏళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు.కానీ 2019 వరకు కూడా పూర్తి చేయలేదు. 2019 లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేనేతలకు ఏడాదికి 18 వేలు ఇచ్చి ఆదుకున్నారన్నారు. చేనేతల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తీసుకునే చర్యలను ప్రోత్సహిస్తామని. అయితే ఇక్కడ చేనేతల కు ఉపయోగపడే విధంగా ఉండాలి.మాస్టర్ వీవర్స్ కు,పెట్టుబడిదారులకు, అధికార పార్టీ నేతలు ఉపయోగపడే విధంగా ఉండరాదన్నారు. ప్రస్తుతం 23 ఎకరాలలో 7 కోట్లతో పనులు ప్రారంభిస్తామని చెప్పారని,అనుకున్న సమయంలో పనులు పూర్తి చేసి చేనేతల కు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీకి భూమి పూజ

**శంకుస్థాపనకు హాజరైన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు**

**వైద్యం పై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు**

ఖమ్మం మే 8 న్యూస్ ఇండియా ప్రతినిధి (ఉపేందర్) ఖమ్మం రఘునాధపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని ఎంతో మెడికల్ కాలేజీలకు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందన్నారు. వైద్య కళాశాలకు అవసరమైన భూమి నిధుల సేకరణలో జిల్లా మంత్రులు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు.వైద్యం పై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. రాజు ఆరోగ్య శ్రీ పరిమితి ఐదు లక్షల నుండి పదిలక్షలకు పెంచిందని దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా,జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి వైరా ఎమ్మెల్యేలు మట్ట రాగమయి,రాందాస్ నాయక్, ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



న్యూస్ ఇండియా రిపోర్టర్ గౌర్రె భరత్ గూడూరు : గూడూరు మండల కేంద్రంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బానోత్ సరిత కు ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా ఆ చెక్కును బానోత్ సరిత భర్త అయినా బానోత్ గణేష్ కు చెక్కు అందించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు వీరి వెంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

## నందవరం లో వాల్మీకి మహర్షి విగ్రహన్ని ఏర్పాటుకు ఎమ్మెల్యే బివి కి వాల్మీకుల వినతి



న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు టౌన్, మే 08,ఎమ్మిగనూరు నియోజకవర్గం,నందవరం మండల కేంద్రంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నందవరం మండలం వాల్మీకులు కోరారు.గురువారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ని వాల్మీకులు కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ నందవరం లో వాల్మీకి మహర్షి విగ్రహన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నందవరం మండలం టిడిపి కన్వీనర్ బోయ దేవుళ్ళ చిన్న రాముడు,పెద్ద రాముడు, తిమ్మరాజు,భీమా శేఖర్ పాల్గొన్నారు.

న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# రాజీవ్ యువశక్తి కి సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలి.

**సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్**



**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక మే 8 ( హైదరాబాద్ సికింద్రాబాద్ సిటీ బ్యూరో రిపోర్టర్ టి నరేష్ )**ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ప్రభుత్వం ఇస్తున్న రాజీవ్ యువశక్తి సబ్సిడీ పథకాని కి సిబిల్ స్కోర్ నిబంధన విధించడం అన్యాయమని
సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు.సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం అడ్డగుట్టలోని శ్రామిక భవనంలో నిర్వహించడం జరిగింది. అనంతరం కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఒకవైపు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీ పథకాలను అర్హులైన వారికి వర్తింప చేస్తామని గొప్పలు చెప్తూ..మరోవైపు సబ్సిడీ పథకానికి అనేక కొర్రీలు, షరతులు విధిస్తుంది అన్నారు. ఈ పథకానికి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువత దరఖాస్తు చేసుకున్నారని ఇలాంటి తరుణంలో సివిల్ స్కోర్ లాంటి నిబంధనను పెట్టడం ద్వారా చాలామంది యువత ఆశలపై నీళ్లు చల్లడమే కావున ప్రభుత్వం ఆలోచించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఏలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి యువతకు రాజీవ్ సబ్సిడీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గౌరీ నాగరాజ్, కొండల్, గౌస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి వివాహానికి రావాలని. పంచాయతీ కార్మికులకు బట్టల పంపిణీ..

**తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్...**




**యాచారం మే 8 న్యూస్ ఇండియా ప్రతినిధి :** ఈ నెల 23వ న తమ కుమారుడు వివాహము కు రావాలని కోరుతూ తుర్కయంజాల్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని యాచారం మండల పరిధిలోని. యాచారం. గునుగల్ , గడ్డ మల్లయ్య గూడ, చౌదరపల్లి ,తమలోని గూడా, నల్లవెల్లి. మంతన్ గౌరెల్లి కేసి తండా. కేసీ తండా మాల్. చింతపట్ల మొండి గౌరెల్లి, తక్కల్లపల్లి తండా తక్కళ్ళపల్లి. కొత్తపల్లి మేడిపల్లి , నానక్ నగర్, తాడిపర్తి , కురుమిద్ద సింగారం, అయ్యవారిగూడెం ,నంది వనపర్తి , మల్కిజ్ గూడా. వివిధ గ్రామాల లోని పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణి చేసి వారిని వివాహానికి ఆహ్వానించిచారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీకి అందరూ సహకరించాలి..

● యాచారం యాచారం మండల ప్రత్యేక అధికారి మాధవరావు.



**యాచారం మే 8 న్యూస్ ఇండియా ప్రతినిధి :** యాచారం మండలంలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీకి అందరూ సహకరించాలనీ మండల ప్రత్యేక అధికారి మాధవరావు అన్నారు. గురువారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో సోషల్ ఆడిట్ కు వచ్చిన సిబ్బందికి తగిన రికార్డులు ఇచ్చి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఎక్కడెక్కడ పనులు చేశాం ఏ ఏ పనులు చేసామన్న విషయాలను వారికి వివరించాలని తెలిపారు. మండల లో రాజీవ్ యువ వికాస్ కింద దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులందరి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. ఏ లాంటి సమస్యలున్న తమ దృష్టికి చేస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో శైలజా ఏపీవో లింగయ్య, ఉపాధి హామీ పథకం ఇంజనీర్ శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కునూరు భద్రాచలం రోడ్డు పనులు ను పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.





**ఏలూరు జిల్లా పోలవరం కుక్కునూరు న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ..**పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయం , ఏలూరు జిల్లా, కుక్కునూరు భద్రాచలం రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కార్యదర్శి గడ్డ మనుగు రవికుమార్, రోడ్డు నిర్మాణంలో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ దృఢంగా నిర్మించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు, అందుబాటులో తేవాలని ఆయన అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పటినుండో గత కొన్ని, సంవత్సరాల నుండి ఈ రోడ్డుకు మోక్షం కరువైందని ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, మన కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తొందరగా, నిర్మాణం చేపట్టి చక చకా రోడ్డు పనులు ప్రారంభించడం చేశామని అన్నారు.

## మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి దామోదర్ రాజానరసింహ

**మంత్రికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికిన డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ**



**ఖమ్మం మే 8 న్యూస్ ఇండియా ప్రతినిధి (ఉపేందర్)**ఖమ్మం నియోజకవర్గ లో ప్రభుత్వ మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శీలారపు దామోదర రాజనర్సింహ విచ్చేసినారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఎలిఫెండ్ కు చేరుకున్న దామోదర రాజనర్సింహ కు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికారు. కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 59 ఉపకులాలకు న్యాయం చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,మంత్రులు దామోదర్ రాజానరసింహ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ అనుబంధ సంఘాల డక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డేవిడ్ రాజ్,తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయా ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ,మైనారిటీ సంఘం నాయకులు ఇంతియాజ్,దండోరా నాయకులు వెంకయ్య,వంశీ,గురవయ్య, వెంకన్న,సురేష్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మలమహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ నియామకం



**చౌటుప్పల్.మే 8.న్యూస్ ఇండియా :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. గురువారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని షాదిఖానలో చౌటుప్పల్ మండల మాల మహానాడు సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాల మహానాడు అధ్యక్షుడిగా ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ, ఉపాధ్యక్షుడిగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగం నరసింహులు, సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దౌడీ యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మందారి మార్కు, మరో పదిమంది మండల కమిటీ సభ్యులు ఎన్నికైనట్లు తెలిపారు .
ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ.. చౌటుప్పల మండలంలో మాలలను చైతన్యం చేసి మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన మలమానాడు కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నరసింహ ఎన్నిక పట్ల పలువురు మలమాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**-విద్యార్థులను అభినందించి సన్మానించిన ప్రధానోపాధ్యాయురాలు డి. భార్గవి**

**చౌటుప్పల్, మే 08, న్యూస్ ఇండియా:**తెలంగాణ రాష్ట్రంలో బుధవారం విడుదలైన 2024 -25 విద్యా సంవత్సరం పది ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రం, తంగడపల్లి గ్రామములోని జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయదుందుభి మోగించారు.సిలివేరు మేఘన 542/600, కొయ్యడ పూజ 523/600, మారగొని పూజ 503/600, బొల్లమోని పూజిత 501 /600, ఎండి హుమేర501/600, అలాగే పాఠశాలలో 450 మార్కుల నుండి 500 మార్కుల వరకు 26 మంది విద్యార్థులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి తెలిపారు. ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. గురువారం పాఠశాలలో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను,వారి తల్లిదండ్రులను తరగతి ఉపాధ్యాయులతో కలిసి శాలువలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి, కే నరసింహ, కె సరళ, పి మంగ, కే మహేశ్వరి,ఏ లింగయ్య,డి ప్రతిమ,డి యాదయ్య,జి శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## జంగారెడ్డిగూడెం పట్టణంలో టయోటా కెర్లస్కర్ మోటార్ వాహనాల పృథ్వి టయోటా షోరూం ప్రారంభోత్సవం...



**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం టౌన్ న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ.**
ఏలూరు జిల్లా అప్లాండ్ ప్రాంతం జంగారెడ్డిగూడెం లో టయోటా షోరూం ను ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు రోషన్ కుమార్, ఈ నూతన షో రూమ్ నందు, సరికొత్త టయోటా వాహనాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ షో రూమ్ నందు అన్ని రకాల టయోటా వాహనాలు మరియు, టెస్ట్ డ్రైవ్ సౌకర్యం కల్పిస్తున్నాము. అంతేకాకుండా అన్ని టయోటా వాహనాలు కు బుకింగ్ స్వీకరిస్తున్నాము. డెలివరీ సౌకర్యం ఇక్కడే ఇవ్వబడును. జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల ప్రజలు పృథ్వి టయోటా ను వినియోగించుకోవాలని యాజమాన్యం కోరింది. గురువారం, షోరూం ప్రారంభోత్సవంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ,డి సి సి బి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు, రావూరి కృష్ణ, టయోటా ఏరియా మేనేజర్ చమన్ శర్మ ,ఎండి పృథ్వి చంద్ర ,సీఈవో ,కిరణ్ కుమార్, జిఎం భాను శ్రీనివాస్, కంపెనీ సిబ్బంది .ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు, డాక్టర్ శ్యాం చంద్ర శేషు, పెనుమర్తి రామ్ కుమార్, అంబేద్కర్, ముఖ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ఆదర్శ కళాశాల ఉత్తమ విద్యార్థినిలకు కలెక్టర్ సన్మానం



**న్యూస్ ఇండియా పెబ్బేర్ :**పెబ్బేరు పట్టణంలోని ఆదర్శ కళాశాలకు చెందిన విద్యార్థినిలు ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించారు.అందుకుగాను వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసిలో పెబ్బేరు పట్టణానికి చెందిన జ్యోతి 434 సాధించింది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కళ్యాణి 988 మార్కులు సాధించగా అత్యుత్తమ ప్రతిభ సాధించినందుకు ఆదర్శ పాఠశాలలో మొదటి ర్యాంకు వచ్చినందున ఆదర్శ కళాశాల విద్యార్థినిలను కలెక్టర్ ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం సిల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించే విధంగా ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ తూర్పుంటి నరేష్ కుమార్ అధ్యాపకులు వేణు చిన్న గోపాల్ రమేష్ పకీరయ్య గంగాధర్ విజయలక్ష్మి మంగమ్మ బుచ్చయ్య మోసి చిన్నయ్య నరసింహులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## యాచారం మండల ప్రత్యేక అధికారిగా మాధవరావు..

● యాచారం మండల పరిషత్ సిబ్బంది ఘన సన్మానం..



**యాచారం మే 8 న్యూస్ ఇండియా ప్రతినిధి :** యాచారం మండల ప్రత్యేక అధికారిగా మాధవరావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మాధవరావు యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ప్రత్యేక అధికారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ యాచారం మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.అధికారులందరూ తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో శైలజా ,ఉపాధి ఏపీవో లింగయ్య, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కొండూరులో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు



**చౌటుప్పల్.మే 8.న్యూస్ ఇండియా :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలోని రైతువేదిక భవనంలో చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్. సుజాత, డాక్టర్.వాణిశ్రీ లు పాల్గొని రైతులు వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులను పాటించాలని సూచించారు. తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రైతులు ఎరువులు, పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవాలని తెలిపారు.సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి చెట్లను పెంచుట వరి,పత్తి పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల వాడకం గురించి రైతులకు పూర్తిగా సమాచారం వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. సీజన్ కు ముందే వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇలాంటి మహోత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామ మన్నారు. శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుందన్నారు. గతంలో తంగేడు,జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని రైతులు కాపాడుకునేవారని గుర్తు చేశారు . ఇప్పటి పరిస్థితులుకు అనుగుణంగా జీలుగా, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలి అని సూచించారు. అలాగే ఆయిల్ ఫామ్ సబ్సిడీని ఉపయోగించుకోవాలని సూచించడం జరిగింది. కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. క్లస్టర్ పరిధిలో ఏఈవోలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు కాబట్టి వారి సలహాలను సూచనలను రైతులు తప్పక పొందాలన్నారు. అనంతరం హెచ్ ఓ కవిత ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, సంజీవరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, బక్క శ్రీనాథ్, రైతులు పాల్గొన్నారు.

# అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్..

● సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..




**ఏలూరు ఏలూరు జిల్లా న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ:**ఏలూరు, మే, 8: దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లు అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించిన దెందులూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ, పిఆర్, ఆర్ అండ్ బి, విద్యుత్, రెవిన్యూ, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సుధీర్ఘ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గ అభివృద్ధిపై లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పందిస్తూ అందుకు సంబంధించిన పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపి ల్యాడ్స్ కు సంబంధించి 2014-19 చేపట్టిన పనులకు సంబంధించిన వివరాలు, 2019-24 సంబంధించిన పనులు వివరాలు పై సమీక్షిస్తూ పనులు చేపట్టి అసంపూర్తిగా మిగిలిన పనులను చేపట్టేందుకు ప్రతిపాధనలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొల్లేరు రైతులు విషయంలో మానవతా ధృక్పధంతో అటవీశాఖ అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఇబ్బంది పడే ఏచర్యలను చేపట్టవద్దని సూచించారు. కొల్లేరుకు సంబంధించి ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు.

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో నియోజవర్గ అభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలకు తోడు మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. జనుము, జీలుగ విత్తనాలు సరఫరాను ఎక్కువ మొత్తంలో చేపట్టి సంబంధిత వివరాలు రైతు సేవాకేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు మొక్కలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్, తదితర సౌకర్యాలు కల్పిస్తే దెందులూరు , పెదవేగి మండలాల్లో90 శాతం మంది రైతులు ఆయిల్ పామ్ పంట వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను కరపత్రాల ద్వారా అవగాహన పర్చాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు నియోజకవర్గం నాలుగు మండలాల్లో 5 వేల ఎకరాల చొప్పున డెమో ప్లాట్లు వేసేందుకు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ దిశగా ఒక మోడల్ గా ప్రకృతి వ్యవసాయాన్ని దెందులూరు నియోజకవర్గంలో తీసుకురావాలని సూచించారు. మత్స్యశాఖకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై విస్తృతంగా అవగాహన పరచాలన్నారు. కొత్త సొసైటీలు ఏర్పాటుచేసి ఎస్సీ, ఎస్టీలకు చెరువులు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటే వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. పెదవేగి మండలంలో దుగ్గిరాల, వంగూరు, దొండపాడు, పినకడిమి, జానంపేట, తదితర గ్రామాల్లో సుమారు 23 ఎకరాలు ఇరిగేషన్ స్థలం ఖాళీగా ఉందని, అందుకు సంబంధించి ఎన్ఓసి సంబంధిత శాఖ ఇస్తే సిసిఎల్ఎ కు ప్రతిపాధనలు పంపి ఇళ్ల స్థలాలకు అవసరమైన భూమిని సమకూర్చే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా అధికారులు దృష్టి పెట్టాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో మార్గంలేని స్మశానవాటికలకు స్థలం గుర్తించి జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. గుండుగొలను నుంచి ఏలూరు గోదావరి కాలువ చివరి వరకు కొంతమేర పూడికతీసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. చినుకులు పడుతుండటంతో రైతులు ఆంధోళన చెందుతున్నారని, ధాన్యం కాపాడుకునేందుకు అన్ని రైతు సేవాకేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయితీరాజ్ పరిధిలో చేపట్టి అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, వివో, జిపి తదితర పనుల తీరునివేదికను అందజేయాలని కోరారు. బి.సి. కార్పొరేషన్ ద్వారా లబ్దిదారులకు అందించవలసిన వివిధ ఉపకరణాల విషయంపై తీసుకున్న చర్యలను విచారణ చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రోడ్లపై ఆక్రమణలు తొలగించిన చోట వెంటనే విద్యుత్ స్ధంబాలు ఏర్పాటు చేయాలన్నారు. పెదపాడు సబ్ స్టేషన్ సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. రొయ్యిలు, చేపల చెరువులకు విద్యుత్ బిల్లుల విషయంలో ఇబ్బంది పెట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఇళ్ల స్థలాల లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కానివి, ప్రారంభమైనవి లబ్దిదారుల జాబితాలు తయారుచేసి గ్రామ పంచాయితీల్లో ప్రదర్శించాలని సూచించారు. 2014-19 మధ్య ఇళ్లు మంజూరై పేమెంట్ జరగని ఇళ్లకు సంబంధించి నిధులు చెల్లింపుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన, తదితర శాఖల ద్వారా అమలవుతున్న ఆయా పథకాల వివరాలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో జనుము, జీలుగ గ్రీన్ మెన్యురే సంబంధించి 10 వేల మెట్రిక్ టన్నులు కేటాయించగా ఇప్పటికే 4వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు అందాయని మిగిలినవి కూడా వారం రోజుల లోపు రానున్నాయన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 1800 హెక్టార్లలో ఉధ్యాన పంటల విస్తరణకు లక్ష్యం నిర్ధేశించడంజరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ పంట విస్తీరణకు రైతుల్లో అవగాహన కలిగించేందుకు వర్క షాప్ నిర్వహించాలని ఉధ్యాన, ఎపిఎంఐపి, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు జిల్లాలో చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలో గౌ. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన వివిధ అంశాలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, సిపివో వాసుదేవరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. భీమేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, పశుసంవర్ధకశాఖ జెడి గోవిందరాజులు, ఎపిఎంఐపి పిడి రవికుమార్, జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి సత్యనారాయణ, డ్వామా పిడి కె.వి. సుబ్బారావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, డిఇఓ యం. వెంకటలక్ష్మమ్మ, పరిశ్రమలకేంద్రం జిల్లా మేనేజరు సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిసివో శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి, బి.సి. కార్పొరేషన్ ఇడి ఎన్. పుష్పలత, ఎస్సీ కార్పోరేషన్ ఇడి ఎం. ముక్కంటి, ఆర్ అండ్ బి , పంచాయితీ రాజ్, ఇరిగేషన్ అధికారులతోపాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహశీల్దార్లు, యంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యం కు శుభాకాంక్షలు తెలియజేసిన వాసిరెడ్డి మురళి.




**భారత సైన్యానికి ప్రభుత్వానికి అండగా ఉంటాం.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి న్యూస్ ఇండియా** పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ గురువారం విద్యానగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా ఉగ్రవాద నిర్మూలనకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశ భద్రత కు నిదర్శనం అన్నారు. సైన్యం నిర్వహించిన దాడులు దేశం గర్వపడేలా చేశాయన్నారు. ఈ సందర్భంగా భారత సైనికులకు ప్రభుత్వాలకు అండగా ఉంటామని దేశంలో ని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా అందరం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండలం నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎటువంటి సహకారాన్ని అయినా అందిస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ సీపీఐ నాయకులు డి. వెంకన్న జి. వీరస్వామి తోట రాజు బండారి మల్లయ్య కృష్ణయ్య చావా శ్రీను పాలమూరు శ్రీనివాసు భూక్యా జనార్దన్ భాగం మాధవరావు రాంజీ కృష్ణయ్య భాగం మహేశ్వర రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా పంచామృత అభిషేకాలు



**జంగారెడ్డిగూడెం న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో గురువారం స్వామివారి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం సందర్భంగా గురువారం ఉదయం ఎనిమిది గంటల నుండి ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారికి మండపారాధన, పుణ్యాహవాచనం పంచామృత అభిషేకములు, లక్ష్మీ గణపతి హెూమం, నీరాజనం మంత్రపుష్పములు మరియు అన్న సమారాధన జరిగినది . భక్తులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు .

న్యూస్ ఇండియా నిజం మా ఇజం

# కుక్కునూరు మండల కేంద్రం లో ఎన్డీయే కూటమి నాయకులతో అలాగే ప్రజలతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష సమావేశం.





**ఏలూరు జిల్లా కుక్కునూరు/బర్రింకలపాడు. న్యూస్ ఇండియా ప్రతినిధి కృష్ణ.** కుక్కునూరు మండలం లోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో అన్ని పంచాయతీల్లో ఉన్న సమస్యలపై ప్రజల నుండి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వినతి పత్రాలను స్వీకరించారు.గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను ఆయనే స్వయంగా ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకొన్నారు గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ఉన్న అధికారులు పని తీరు ఏ విధంగా ఉందో నిర్లక్ష్యం వహిస్తూ విధుల పట్ల అలసత్వం వహిస్తున్న వారి వివరాలు నేరుగా ఎమ్మెల్యే కి తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు.గత ప్రభుత్వం 5ఏళ్ల లో 50లక్షల రూపాయలతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలం లోనే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తూ నియోజకవర్గం లో అభివృద్ధి ని ఉరకలు పెట్టిస్తోందన్నారు.ఎన్నికల్లో నిర్వాసితులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నూరు శాతం అమలు చేసిందని నిర్వాసితులు ముఖాల్లో ఆనందాన్ని నింపిందని ఎమ్మెల్యే అన్నారు. నిర్వాసితులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటే ముందుగా వారికి చెందాల్సిన ప్యాకేజీని అలాగే 18 సంవత్సరాలు నిండిన వారికి కూడా ప్యాకేజీ అందించే విధంగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడమని త్వరితగతన వారికి అందాల్సిన ప్యాకేజీ అందుతుందని, రాబోయే రోజుల్లో వరదలు వచ్చే నాటికి మీకు చెందాల్సిన ప్యాకేజీ అందించి తరలించే కార్యక్రమాన్ని చేపడతామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. నిర్వాసితుల కుటుంబాలు సుమారు 2944 మందికి గాను 2785 మందికి నష్ట పరిహారం అందిందని మిగిలిన 158 కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని వారికి కూడా త్వరలోనే ఆ నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో నిర్వాసితుల సమస్యలను గాలికి వదిలేసారని కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే నిర్వాసితుల సమస్యలను పరిష్కరించమన్నారు. ఇటీవలే కాలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి నిర్వాసిత కాలనీలో పర్యటించగా వారు నివసిస్తున్న గృహాలు కూడా నాణ్యత లేకపోవడం గుర్తించామన్నారు. మరల టెండర్లను పిలిచి నిర్వాసితులను పునర్నిర్మాణాలు చేపట్టి వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరామన్నారు. పోలవరం నిర్వాసితుల కుటుంబాలను ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడూ కూడా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు.

అధికారులు స్థానికంగా నివసించాలి.

కుక్కునూరు మండల కేంద్రంలో జరిగిన ఎన్డీఏ కూటమి నాయకులు సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రంలో నివాసం ఉండాలని కోరారు. మండల పరిధిలో నివసించకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని. పరిపాలనా సౌలభ్యానికి ఆటంకం కలుగుతోందని, పలువురు ప్రజలు ఆయన వద్దకు వచ్చి మండల లోని అధికారులపై ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నటువంటి అధికారులందరూ ఆయా ప్రాంతాల్లోనే నివాసం ఉండేటట్లు చూసుకోవాలని కోరారు. అధికారులు అందుబాటులో, లేరని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు చేపట్టడానికి ఒక నిమిషం కూడా ఆలోచించనని ఎమ్మెల్యే అన్నారు. ప్రజాసేవలో ఆటంకాలు కలిగించకుండా ప్రజలకు అందాల్సిన సంక్షేమలు అందే విధంగా ప్రభుత్వ అధికారులు చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.

జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, కుక్కునూరు జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్ ములిసేట్టి యుగంధర్, వేలేరుపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ గణేశుల ఆదినారాయణ. బిజెపి మండల పార్టీ ప్రెసిడెంట్ తూము వెంకన్న, టిడిపి మండల ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, కూటమి నాయకులు మంత్రి గోపాలకృష్ణ, వెంకన్న బాబు, సాంద్ర రవి ప్రసాద్, చల్లా కోటి, గాడిద వెంకటేశ్వర్లు, మద్దుల రాఘవ, ఆవుల శ్రీనివాస్, అమరవరపు సాయి, పొదిళ్ల ధనస్వామి, పరిటాల గణేష్, కుంజ భద్రం, సత్యనారాయణ, నరేంద్ర రాజు, పిచ్చుక హరిబాబు, రామకృష్ణ, గంజి రాంబాబు తదితర కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# 'ఉగ్రవాదం' పై కఠిన చర్యలు తీసుకోవాలి.



**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, మే 08, న్యూస్ ఇండియా :** ఆపరేషన్ సింధూర్ ను ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర స్వాగతించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల సంస్థల స్టావారాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' ద్వారా దాడులు చేసి ఉగ్ర వాద స్టావారలను నెల మట్టం చేయడాన్ని స్వాగతిస్తున్నాం అని, రాబోయే రోజుల్లో సైన్యం తీసుకునే చర్యలకు భారత పౌరుల సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఇటీవల పహల్గం లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని యావత్ దేశం ఖండించింది ఇలాంటి దాడులు భవిష్యత్తు లో జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాకిస్తాన్ ఉగవాదులను అడ్డం పెట్టుకొని భారత దేశంలో అశాంతి, అణిచ్చిత్తి చేసే కుట్రలు కుతంత్రాలు మానుకోవాలని, లేకుంటే భారత ప్రభుత్వం, సైన్యం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం పై కఠిన చర్యలు తీసుకుంటుందని హేచ్చరించారు. పాకిస్తాన్ భారత దేశం పై చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను, దురగాతలను అంతం చేయడానికి భారత ప్రభుత్వం సైన్యం తీసుకునే చర్యలకు భారత పౌరుల మద్దతు ఉంటుందని అన్నారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 20 న గ్రామీణ బంద్.

**30 న రాష్ట్ర వ్యపితంగా కలేక్టర్ ఆఫీస్ ల ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య**





**యాచారం మే 8 న్యూస్ ఇండియా ప్రతినిధి :** ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని పరిరక్షించాలని వ్యవసాయ కార్యకర్త సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ చట్టానికి 2 లక్షల 50 వేల కోట్ల నుండి 86 వేల కోట్లకు రూపాయల బడ్జెట్ తగ్గించింది . ఎర్రటి ఎండలో నేల గట్టిగ ఉన్నందున పామ్ పందు పనులు చెప్పడం చేసిన పనికి 14 వారల నుండి డబ్బులు రాకా పోవడం గతంలో లాగా ప్రతి వారం డబ్బులు ఇవ్వక పోవడం సమ్మర్ అలావెన్స్ లు రద్దు చేయటం పే స్లిప్పులు ఇవ్వడం లేదు.పని ప్రదేశలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదు నీళు ఇవ్వడం లేదు 2సార్లు ఫొటో తీసే విధానం లాంటివి ఉపాధి హామీలో అనేక మార్పులు చేర్పులు చేసి కూలీలను పొమ్మనలేక పొగ పెట్టె పద్ధతులో కేంద్ర ప్రభుత్వం బీజేపీ వ్యహరిస్తుంది పలితంగా గ్రామంలో 400మంది కూలీలు పని చేసే వారు బీజేపీ పుణ్యమా ఇప్పడు కేవలం 70 మంది మాత్రమే పనిచేస్తున్నారు మిగతా వారు పనిలేక ఏమి పని చేయాల నో అర్థం కాని పరిస్థితులల్లో పని బాట లేక గోడలు గీకుతున్నారు.ఎలాంటి పనులు లేని సమయంలో దేశంలో కొట్లాది మంది కూలీల వలసలు నీవారించడం కోసం ఎర్రజండా పోరాట పలీతంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని న్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కవాల్సుకొని నిర్వీర్యం చేస్తూ క్రమంగా ఉపాధి హామీ చట్టాన్ని తీసివే కుట్రలో భాగంగానే ఇవన్నీ మార్పులు చేసినారు . ఇప్పటి కైనా ఉపాధి హామీకి కావాల్సిన బడ్జెట్ కేటాయించాలి. ల్యాండ్ లెవెలింగ్ పనులు ప్రారంభించి కూలీలందరికి పనులు కల్పించాలి కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ రోజు కూలి 600 రూపాయలు ఇయ్యాలి సంవత్సరానికి 200రోజులు పని కల్పించాలి పే స్లిప్పులు ఇవ్వాలి పనిముట్లు ఇవ్వాలి పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి ఫీల్డ్ అసిస్టెంట్ల మరియూ 8 గ్రామాల సీనియర్ మేట్ల జీతాలు చెల్లించాలి సీనియర్ మేట్లను %ట్ఖు% లుగా తీసుకోవలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు. మే 20 న దేశ వ్యతంగా జరిగే గ్రామీణ బంద్. మే 30న రాష్ట్ర వ్యతంగా కలేక్టర్ ఆఫీస్ ల ముందు జరిగే ధర్నాలో వేలాది లాది మంది కూలీలు పాల్గొని బీజేపీ ప్రభుత్వం మెడలు వంచి ఉపాది హామీ చట్టాన్ని కపాడుకోవాలి నీ కోరుతూ ఈ 2 కార్యక్రమాలల్లో కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయ ప్రదం చేయాల్చిందిగా కోరుతున్నాము

# మల్కిస్ గూ డా ఈదమ్మ దేవాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం..

నంది వనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవతు రాజు నాయక్



**యాచారం మే 08 న్యూస్ ఇండియా ప్రతినిధి :** మల్కిజ్ గూడ గ్రామ ఈదమ్మ దేవాలయ నిర్మాణానికి 15,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నందివనపర్తి మాజీ సర్పంచ్ డా: రాజునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు వర్త్యావత్ గణేష్, వర్త్యావత్ వినోద్, వర్థ్యవత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు.



**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, మే 08, న్యూస్ ఇండియా :** ఆర్యవైశ్యుల కుల దైవం సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తో పాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ఐబీ నుంచి అమ్మవారి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వాసవి మాతకు పంచామృతాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను చేశారు. మహిళలు లలిత సహస్రపారాధన చదివి కుంకుమార్చనలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు ఆమెటి పాండయ్య, కార్యదర్శి ఇల్లింతల రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తోపాజి హరీష్, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'రక్త సిందూరం' ప్రతీకార చర్యలు భేష్.



**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, మే 08, న్యూస్ ఇండియా :** పహల్గం దాడికి తగిన రీతిలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో ప్రతీకార చర్యలు తీసుకోవడంలో భారత సైన్యం చర్యలు భేష్ అని యావత్తు జాతి హర్షించ దగ్గ పరిణామమని బి ఆర్ ఎస్ రాష్ట్ర మైనారిటీ నేత మహ్మద్ సాధిఖ్ సమర్థించారు. మన సైన్యం ఎదుట ఎవరి ఆటలు నడవలేని విధంగా జవాబు చెప్పారని 'మన సైన్యం పై హర్షతి హర్షం' వ్యక్తం చేశారు. ఈ నెపథ్యంలో ప్రపంచంలో భారత దేశం గొప్ప దేశమని, భారత సైన్యం కూడా చాలా సమర్థ వంతమైందని, ఇతర దేశాలు మనతో మంచిగా ఉంటే స్నేహంగా ఉంటాం, లేదంటే దానికి తగ్గట్టుగా దిటుగా సమాధానం ఇస్తాము అని, పహాల్గామ్ దాడికి ఆపరేషన్ సింధూర్ దీనికి నిదర్శనం అని సాధిఖ్ కొనియాడారు. దరిమిలా పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం బాలగాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ను సాధిఖ్ స్వాగతి%శీ% చారు. వెరసి పాకిస్థాన్ లోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాకున్న ఉగ్రవాదులను పెద్ద సంఖ్యలో హత మార్చిన భారత సైన్యానికి అభినందనలు అని సాధిఖ్ అన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు భారత త్రివిధ దళాలు ఈ దాడులు చేపట్టినందుకు దేశ మంత గర్వపడుతు మన సైన్యం పై హర్షాలు వ్యక పరుస్తున్నారని సాధిఖ్ కొనియాడారు.ఆపరేషన్ సింధూర్ పై పాకిస్థాన్ కు గట్టిగ గుణ పాఠం చెప్పారని, ఉగ్రవాదుల పై మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని, పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని, ఆపరేషన్ సింధూర్ కు జై జవాన్, జై హింద్ అంటూ సాధిఖ్ మద్దతు పలికారు. ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా గర్వపడుతున్నానని, ఉగ్రవాదం, ఉన్మాదం, ఏ రూపంలో వున్నా ఏ దేశం లో వున్నా ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేది తప్ప లాభం చేకూర్చేది కాదని సాధిఖ్ నొక్కి చెప్పారు. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా ఉండి దేశ రక్షణలో మేమేవరికి తక్కువ కాము అన్నట్లుగా వారికి శక్తి సామర్థ్యలు ఉండాలని ప్రార్థిస్తున్నన్ని సాధిఖ్ అన్నారు. సింధూర్ ఆపరేషన్ పోరాటంలో తమంతా అండగా నిలుస్తామని, జై జవాన్, జై హింద్ అని సాధిఖ్ అన్నారు.

న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# ఎడిటోరియల్

## భరతమాత ముద్దుబిడ్డలు

హహోల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన తర్వాత ఆపరేషన్ సిందూరతో యుద్ధం అనివార్యమైతే భారత్ , పాకిస్తాన్ బలగాల సంగతేమిటన్న చర్చ జోరుగా సాగుతుంది. పాకిస్థాన్ బలమెంత? భారత్ బలగం ఎంత? దాదాపు తొమ్మిది ఉగ్రవాదుల స్థావరాలపై దాడులు చేసిన భారత్ బలగాలు, పాకిస్థాన్ బలం సంగతిపైనే సోషల్ మీడియాలో కూడా ఎక్కువ మంది సెర్చ్ చేస్తున్నారు. పాకిస్తాన్ సరిహద్దుల సమీపంలో ఎందుకు కాలుదువ్వుతుంది? దాని ధైర్యమేంటి? భారత్ తలచుకుంటే క్షణాల్లో మసైపోయే పాకిస్తాన్ లో ఇంతటి ధైర్యమెందుకు వచ్చిందన్నది కూడా చాలా మందికి అర్థం కాలేదు. అందుకే పాకిస్తాన్ బలం అనేది భారత్ తో పోల్చుకుంటే చాలా తక్కువని తెలిసినా వాటి వివరాల కోసం గూగుల్ లో వెతుకుతున్నారు.

**నాలుగో స్థానంలో...**

మిలటరీ ర్యాంకింగ్ లో భారత్ పాకిస్తాన్ కంటే ముందు వరసలో ఉంది. సైనిక శక్తికి సంబంధించి ప్రపంచంలోని 145 దేశాల జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉంటే పాకిస్తాన్ పన్నెండో స్థానంలో ఉంది. భారత్ కు ఇరవై రెండు లక్షల మందికి పైగా సైనిక బలం ఉంది. దీంతో పాటు యుద్ధ ట్యాంకులు నాలుగువేలకు పైగానే ఉన్నాయి. లక్షన్నర ఆర్మర్డ్ వెహికల్స్ తో పాటు పవంద వరకూ సెల్ఫ్ ప్రొఫెల్డ్ అర్టిరీ, 3,975 వరకూ టోన్డ్ ఆర్టిలరీలు ఉన్నాయని తెలుస్తోంది. అదే సమయంలో మల్టీ బారెల్ రాకెట్ ఆర్టిలరీలు 264 వరకూ ఉన్నాయి.

**పాక్ వద్ద మాత్రం...**

కానీ పాకిస్తాన్ వద్ద మాత్రం పదమూడు లక్షల మంది సైనికులున్నారు. లక్షా ఇరవై నాలుగు వేల మంది నౌకాదళ సిబ్బంది, డెబ్బయి ఎనిమిది వేల మంది వైమానిక సిబ్బంది న్నారు. పాక్ వద్ద 1,399 ఎయిర్ క్రాఫ్ట్ లుండగా,2,627 యుద్ధ ట్యాంకర్లున్నాయి. 662 సెల్ఫ్ ప్రొఫెల్లడ్ ఆర్టిలరీ, 2,629 టోడ్ ఆర్టిలరీ, ఆరువందల మల్టీ బ్యారెల్ ఆర్టిలరీలున్నాయి. పాక్ నౌకాదళం వద్ద 121యుద్ధనౌకులున్నాయి. అలాగే 116 ఎయిర్ పోర్టులు, అరవై మర్చంట్ మెరైన్ షిప్లు ఉన్నాయని గ్లోబల్ పవర్ ఫైర్ వెబ్ సైట్ తెలిపింది.

**భారత్ తో పోల్చుకుంటే...**

భారత్ వాయుసేన వద్ద 3.10 లక్షల మంది సైనికులున్నారు. 2,229 విమానాలున్నాయి. వాటిలో యుద్ధ విమానాలు513 వరకూ ఉన్నాయి.ఆరు ట్యాంకర్ ఫ్లీట్ ఎయిర్ క్రాఫ్ట్ లు కలిగిన భారత్ వాయుసేనలో కూడా పాకిస్తాన్ కు మించి ఉంది. భారత్ త్రివిదళాలైన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వద్ద దాదాపు 899 హెలికాప్టర్లున్నాయి.వీటిలో దాదాపు ఎనభై అటాక్ హెలికాప్టర్లు. నౌకాదళం ప్రకారం చూసుకున్నా భారత్ బలం తక్కువగా అంచనా వేయడానికి వీలులేదు. పాకిస్తాన్ తో సరిపోల్చడానికి కూడా వీలులేదు. ఎందుకంటే భారత్ కు రెండు విమాన వాహన నౌకలతో పాటు మొత్తం 293 నౌకలున్నాయి. అర్జున్ ట్యాంక్ భారత్ కు ప్రత్యేకత. ఆధునిక ఫీల్డ్ గన్స్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. డ్రోన్లు కూడా ఇరు దేశాలు దగ్గర పెట్టుకున్నా ఇందులో కూడా భారత్ దేపైచేయిగానే ఉంది. పాకిస్తాన్ కంటే భారత్ వద్ద మూడింతల బలం ఎక్కువగా ఉందని లెక్కలు చెబుతున్నాయి. భారత్ బలగంతో పోల్చుకుంటే పాక్ త్రివిధ దళాల బలం తీసికట్టుగానే చెప్పొచ్చు

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

### చేపలు, కోడిగుడ్లు మంచివి

### క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

### వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి
పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి
స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది.

అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.


న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# నేహా శెట్టి.. ఇంతకంటే హీటెక్కించే లుక్కుంటుందా..



కృతి శెట్టి తన సమ్మర్ చిక్ లుక్‌లో మెరుస్తోంది

సౌత్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేహా శెట్టి.. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో సునామీ సృష్టిస్తోంది. 'డీజే టిల్లు' సినిమాలో తన అందం, అభినయం, గ్లామర్ మిక్స్ చేసిన స్టైల్‌తో నేహా ఒక్కసారిగా యువత మనసు దోచుకుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ ఆమెకు ఎన్నో అవకాశాలను తెచ్చిపెట్టింది. అలాంటి నేహా తాజాగా మరోసారి తన స్టన్నింగ్ లుక్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన తాజా ఫోటో షూట్ స్టిల్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. డార్క్ సీక్విన్ లెహంగాలో, స్టైలిష్ బ్లౌజ్‌తో కుర్రకారును మంత్రముగ్ధుల్ని చేస్తోంది నేహా. సూర్యకాంతి కాంతుల్లో ఆమె చర్మ సౌందర్యం మరింత గ్లో ఇచ్చేలా కనిపించగా, మేకప్, జ్యూవెలరీ, లైట్ షేడోలు అన్నీ కలసి మాజిక్‌ను చూపిస్తున్నాయి. ఈ ఫోటోలపై ఇప్పటికే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. ఒకదానికొకటి మెరుగు అన్నట్లుగా నేహా పోస్ట్ చేసిన ప్రతి ఫోటోలో మునుపటి కంటే మరింత గ్రేస్, కాంతి కనిపిస్తోంది. ముఖ్యంగా హాఫ్ కవర్ చేసే ట్రాన్స్‌పరెంట్ దూపట్టాతో తీసిన షాట్ మాత్రం ఔరా అనిపించేలా ఉంది. ట్రెండీ లెహంగా మోడర్న్ డిజైన్‌తో, క్లాసిక్ టచ్‌తో మిక్స్ కావడం చూసి ఫ్యాషన్ లవర్స్ ఫిదా అవుతున్నారు. ఖప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో బిజీగా మారింది. గ్యాప్ తర్వాత మంచి కథలతో, గ్లామర్‌కు స్కోప్ ఉన్న పాత్రలతో వెనక్కి తిరిగి చూడకూడదనుకుంటోంది. ఇప్పటికే ఆమె నటిస్తున్న కొన్ని సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. ఈసారి నటనతో పాటు సోషల్ మీడియాలో తన స్టైలింగ్, ఫోటో షూట్‌లతో కూడా పాపులారిటీ పెంచుకుంటోంది. సినిమాలతోనే కాదు తాజా ఫోటోలతో నేహా తనకున్న గ్రేస్ తో ముగ్ధుల్ని చేయగలదని నిరూపించుకుంది.





బ్లూ లెహంగాలో దివి యొక్క క్లాసీ లుక్ హృదయాలను గెలుచుకుంది

# ట్రెడిషనల్ టచ్ లో దిశా పటాని హై గ్లామర్ ట్రీట్



బాలీవుడ్ గ్లామర్ డాల్ దిశా పటానీ ఎంత స్టైలిష్‌గా ఉండాలో మరోసారి నిరూపించింది. తాజాగా ఆమె ఓ ఈవెంట్‌కు హాజరైన సమయంలో ధరించిన ఆరెంజ్ కలర్ ఔట్‌ఫిట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అందమైన చీరకు మ్యాచింగ్ బ్లౌజ్, డీప్ నెక్ డిజైన్‌తో క్లాసీగా, మోడరన్‌గా కనిపించిన దిశా పటానీ లుక్కు నెటిజన్లను ముగ్ధులను చేస్తోంది. ఈ ఫొటోల్లో దిశా కవర్ చేసిన ఎక్స్‌ప్రెషన్స్, ఆమె హుందా చిరునవ్వు చూసిన వారెవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందంతో పాటు స్టైల్‌కు ప్రాధాన్యత ఇచ్చే దిశా.. ఈసారి తన గ్లామర్ టచ్తో ఆకట్టుకుంది. కేప్ షైను వర్క్ ఉన్న ఈ దుస్తులు ఆమెపై ఎంతో గ్రేస్‌ని చూపించాయి. జ్యూవెలరీ, వేవీ హేర్ స్టైల్‌తో ఆమె లుక్ మరింత మెరిసిపోయింది. దిశా పటానీ కెరీర్ విషయానికొస్తే.. మోడలింగ్‌తో తన ప్రయాణం మొదలుపెట్టి, 'లోఫర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లిన దిశా, 'ఎమ్.ఎస్.ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరి', 'బాఘీ 2', 'మలంగ్', 'ఏక్ విలన్ రిటర్న్స్' వంటి సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె స్టంట్స్, డ్యాన్స్‌లు కూడా యువతలో మంచి ఫాలోయింగ్ తెచ్చాయి. ప్రస్తుతం దిశా పటానీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ మీద దృష్టి పెట్టింది. ప్రభాస్‌తో 'కల్కి 2898 ఏ.డి.'లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఆమె నటనతో పాటు గ్లామర్ అందాల గురించి కూడా సోషల్ మీడియాలో నిత్యం చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు వచ్చిన ఈ ఫొటో షూట్ కూడా దిశా హాట్ ఇమేజ్‌ను మరింత పెంచేసింది. ఇక ఈ లుక్స్ చూసిన నెటిజన్లు "ఫైర్!", "అందానికి నిర్వచనం ఈమె", "ఎక్స్‌ప్రెషన్‌లో క్లాస్", అంటూ కామెంట్స్ పెట్టుతున్నారు. నిజంగానే దిశా ఈ ఫొటో లుక్‌తో మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. తెరపైనే కాకుండా సోషల్ మీడియా లెవెల్లోనూ ఆమె జోరు అదే స్థాయిలో నడుస్తోంది.